


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 4 జులై 2025 పేజీలు 8


# మీ నమ్మకాన్ని నిజం చేస్తున్నాం

- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ
- ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు
- రాబోయే రోజుల్లో మయూరి కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఎప్పుడో ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో ఇన్ని వేల మందికి ఇండ్లు కట్టించే అదృష్టం తనకు లభించిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శిల్పారామంలో నగరపాలక సంస్థ పరిధికి చెందిన లబ్దిదారులకు ఆయన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ప్రొసీడింగ్స్ పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ మీకు ఇండ్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. తైబజార్ రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చామని, ఎన్నికల ఫలితాలు రాగానే తైబజార్ రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎవరి మధ్యవర్తిత్వం, దళారీ వ్యవస్థ లేకుండా, పార్టీలకు అతీతంగా అసలైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు తీసుకురాబోతున్నామని, మిమ్మల్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి నిరంతరం పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. మీరు మీ కాళ్ళు మీద నిలబడి జీవించేందుకు నైపుణ్య శిక్షణ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలకోసమే వీరన్నపేటలో రెండుమూడు రోజుల్లోగా శంకుస్థాపన చేసుకుంటామని, అలాగే రైల్వే స్టేషన్ రోడ్ లో ఒక ట్రైనింగ్ సెంటర్ పూర్తయిందని, దానిని కూడా ప్రారంభించుకోబోతున్నామని ఆయన చెప్పారు.

ఇప్పటి వరకు బికెరెడ్డి కాలనీలో కంప్యూటర్ కోర్స్‌లో వెయ్యి మందికి పైగా ఆడబిడ్డలు శిక్షణ పూర్తి చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు.




మిగతా 2లో

# రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

**- ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** మన తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తీగల వెంకటస్వామి కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధ్యక్షతన నాగర్‌కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షుడు అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీకృష్ణ మరియు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అలాగే నాగర్ కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ మరియు ఆయా నియోజకవర్గ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తోందని ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్‌లో ఉన్న ప్రతి కార్యకర్తలో ఉందని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ యువతకు మరింత మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని వాటిని యువత సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని కోరారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, యువకులను

మిగతా 2లో

## విద్యార్థినీలు చదువుకుంటేనే..

# బంగారు భవిష్యత్తు

**- ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి**



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** విద్యార్థినిలు బాగా ఇష్టపడి చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ముఖ్యఅతిథులుగా ఎంపీ, ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు తీసుకురావాలని తెలిపారు.



అదేవిధంగా సమగ్ర శిక్ష అభియాన్ నుంచి 2 కోట్ల 30 లక్ష ల నిధులచే బాలికల జూనియర్ కళాశాల భవనం నిర్మించారని వారు తెలిపారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలియజేశారు.

మిగతా 2లో

# అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**లింగాల, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి సొంతింటి కలను సహకారమే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నదని, అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం లింగాల, అంబటిపల్లి గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మాజీ సింగిల్ విండో అధ్యక్షులు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చి వారు సొంతింట్లో జీవించాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందన్నారు. పల్లెల్లో గుడిసెలు ఉండకూడదని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను గతంలో నిర్మించినట్లు గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూములను నిర్మించి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సరియైన న్యాయం జరుగుతున్నదని అన్నారు. పదేళ్లుగా నిరుపేదలు ఇందిరమ్మ పథకం కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు పలుమార్లు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించారని అన్నారు. పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 జులై 2025

## మీ నమ్మకాన్ని నిజం చేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)



రాబోయే మూడున్నర సంవత్సరాలు మహబూబ్ నగర్ ఆడబిడ్డలకు మంచి రోజులు రాబోతున్నాయని ఆయన చెప్పారు. దానికి రుజువు ఈరోజు వందల మందికి వారి సొంతింటి కళ సాకారం చేయడమే అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మీ ఆశీర్వాదం మా మీద ఉంటుందని పూర్తి విశ్వాసము ఉందని, మీకోసం పనిచేస్తున్న మమ్మల్ని నిలబెడతారని ఆయన అన్నారు. ఇంతమంది సొంతింటి కళ నెరవేర్చిన ముఖ్యమంత్రిని ఆశీర్వదించి దీవించాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీ గా ఉన్న మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అత్యధిక సంఖ్యలో నిధులు తెచ్చి మహబూబ్‌నగర్‌ను నెంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్‌నగర్‌ను మొదటి స్థానంలో నిలిపేందుకు మా ఆడబిడ్డల సహకారం వారి తోడ్పాటు అవసరమని ఆయన చెప్పారు. రెండు మూడు వారాల్లోగా రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అవేజ్, ఫయాజ్, సిజె బెనహర్, అజ్మత్ అలి, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, జహీర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకొని గ్రామ ప్రజలకు అండగా ఉంటూ వారికి గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్ళాలని కోరారు. ఇందులో భాగంగా మండల, నియోజకవర్గ స్థాయిలో యువతకు నాయకత్వం వచ్చేలా అవకాశాలు కల్పిస్తున్నామని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ మరియు ఇతర యువ నేతల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. పార్టీ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే యువతను ప్రోత్సహించడంలో తాను ముందు ఉండి యువతకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల్ ప్రెసిడెంట్ కోటయ్య ,అసెంబ్లీ అధ్యక్షులు తిరుపతి గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిదల రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాలప్ప ,మాజీ జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు విక్రంతేజ్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, శేఖర్, గౌస్ ,నాగరాజు ,రామస్వామి, రవి యాదవ్, అఖిల్ రాథోడ్, కమ్మరి నరేష్, ఏల్ల గౌడ్ మడుగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : కల్వకుర్తి పట్టణంలోని 12 వ వార్డులో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందిస్తామన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి , నాయకులు పుస్తకాల రాహుల్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, ఆంజనేయులు, జమ్ముల శ్రీకాంత్, పాండురంగారెడ్డి, నాని యాదవ్, శివరాం, శివ ప్రసాద్, నరేష్, శివ, రాజేష్, సురేష్, శ్రవణ్, వార్డ్ ఆఫీసర్ శివప్రసాద్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయి సమ్మేళనం విజయవంతం చేయాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయి అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమ్మేళనం సన్నహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, మల్లికార్జున ఖర్గే గ్రామస్థాయి అధ్యక్షులతో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించనున్న సమ్మేళనం లో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు, నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో గ్రామ, పట్టణ స్థాయి అధ్యక్షులు తరాలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి ,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ కుమార్, యాట నరసింహ, మోతిలాల్ నాయక్, మట్ట వెంకటయ్య గౌడ్, భూపతి రెడ్డి, రాహుల్ ,చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్, ఆరిఫ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

# కంపెనీలు మరియు ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో రైతులు విత్తన పత్తి పంటను వేసి నెలరోజులు దాటిందని వేసిన పంటను తొలగించమని రైతులను ఆర్గనైజర్లు బలవంత పెడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు విత్తనాలను ఇచ్చింది ఆర్గనైజర్లు అయినప్పుడు రైతు ఎన్ని ఎకరాలు విత్తనాలు నాటుతున్నాడో ఆర్గనైజర్లకు ముందే తెలిసినా విత్తనాలు నాటేటప్పుడు ఏమనకుండా నెల రోజులు గడిచిన తర్వాత పంట తీసేయమని చెప్పడం సరైన పద్ధతి కాదని ఎకరాకు రెండు క్వింటాళ్లు మాత్రమే కొంటామని మిగతాది కొనము అని రైతులను భయపెట్టి పంట తీసి వేయిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక్క ఎకరాకు రైతు 50వేల రూపాయల దాకా పెట్టుబడి ఖర్చు పెట్టారని పంట తీసేసిన రైతులకు ఆ డబ్బంతా కంపెనీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలోని విత్తనపత్తి పంటపై సమగ్రమైన సమాచారం సేకరించాలని కంపెనీలపై ప్రభుత్వ అజమాయిషి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తన పత్తి పంట పండిస్తున్న రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ రైతులు రంగన్న,శివరాజు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లతో కార్మికులపై నిర్బంధం

### - కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9

### - సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి తిరుపతయ్య



**పాలమూరు మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోళ్లతో కార్మికులపై మరింత నిర్బంధం పెరిగే ప్రమాదం ఉందని సౌత్ సెంట్రల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి జి తిరుపతయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న సార్వత్రిక సమ్మె - దాని ప్రధాన్యత అంశం పై స్థానిక రెడ్ క్రాస్ భవన్ లో జరిగిన సెమినార్ లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రశాంగించారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను నిరసిస్తూ జూలై 9 సార్వత్రిక సమ్మె జరుగుతుందని ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో పోరాటాలతో 80 ఏళ్ల కింద సాధించుకున్నా కార్మిక చట్టాలను, హక్కులను నిర్వీర్యం చేస్తే కార్మికులు ప్రజలు సహించబోరని హెచ్చరించారు. ఉద్యోగ కార్మికులు ప్రజలకు భద్రత లేకుండా చేసే కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కార్మికులు,కార్మిక, సంఘాల ప్రతినిధులు, అభ్యుదయ వాదులు ముందుకు వచ్చి సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు వి రాజేశ్వర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు, ఎస్ డబ్ల్యూ ఎఫ్, టీఎస్ యుటిఎఫ్ ,ఎఐటియుసి, టియుసి, టిఎన్టియుసి సంఘాల నేతలు కిల్లే గోపాల్, కురుమూర్తి, వీరాంజనేయులు, రవికుమార్, సురేష్, రాములు యాదవ్, సాంబశివుడు, రాములు, వివిధ కార్మిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మేఘన అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలోని నిరూపేదరాలైన వోడ్ల సరస్వతమ్మ మరణ వార్త కాంగ్రెస్ కార్యకర్తల ద్వార తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి సరస్వతమ్మ మృతి పట్ల చింతిస్తూ ఆమె దహన సంస్కరణకు 5 000 రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి,మాజీ ఎస్ఎంసి చైర్మన్ టైర్ రవి,టిఎంఆర్ నాయకులు ఎస్ రాఘవేందర్,కురుమయ్య,మరియు ఆవుల రాజు,చిన్న మన్యం, దర్శన్, బొందల కృష్ణయ్య ,గోపాల్, హనుమంతు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్థిక సహాయాన్ని అందుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మెగారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)

చెంచు గిరిజనులకు వెయ్యి ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పూర్తికావచ్చిందని అన్నారు. అచ్చంపేటలో పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమంలో చెంచులకు ఇళ్ల పట్టాలను అందజేస్తామన్నారు. అచ్చంపేట నియోజక వర్గంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం ద్వారా సోలార్ పంపుసెట్లను రైతులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. లింగాల మండలంలో 471 ఇల్లు మంజూరు కాగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద 45 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తొందర్లోనే నూతన రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని వెల్లడించారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా నిరుపేదలకు ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నారా యణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య , ముక్తార్, లక్ష్మణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఇందిరమ్మ విజయలక్ష్మి,నందిని పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులు అందరికీ రైతు భరోసా అమలు చెయ్యాలి

### - మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని కొన్ని గ్రామాల రైతులకు రైతుబంధు వారి ఖాతాలో జమ కాలేదు కొందరు రైతులు మాకు రైతుబంధు పడలేదు అని వ్యవసాయ అధికారులను సంప్రదించగా మీరు ప్రతి సంవత్సరము పంట నమోదు చేసుకొని కారణంగా ప్రభుత్వము మీకు రైతుబంధు నిలుపుదల చేసిందని అధికారులు చెప్పడం జరిగినది.కొందరు బతుకుదెరువు కొరకు వలసలు వెళ్ళగా కొందరికి అవగాహన లేక పంట నమోదు చేసుకొని కారణంగా రైతుబంధు నిలిచిపోవడం జరిగినది. గతంలో పడేవిధంగా పడుతాయి అని కొందరు రైతులు అనుకున్నారు కొందరు రైతులు భూములు కౌలుకు ఇచ్చుకోవడం మరియు పంటలు పండిన తరువాత తమ కుటుంబం వరకు తినడానికి సరిపోతాయి అని కొందరు కౌలు రైతు పంట నమోదు చేపీయని కారణంగా భూమి యాజమానికి నష్టము జరిగింది కనుక అధికారులు మండలం లోని రైతుల నివేదిక తయారుచేసి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి మండలములో 150 ఎకరాల వరకు పైసలు జామకాని రైతులకు రైతుబంధు వచ్చే విధంగా చేయాలని అధికారులను కోరడం జరుగుతున్నది అదేవిధంగా కౌలు రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వని కోరుచున్నాము అని మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీంద్రావు పేర్కొన్నారు.

## ఉర్దూ మీడియం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో గురువారం మజ్లిస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్లిస్ యువజన నాయకులు ఇమ్రాన్, ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించడానికి మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లప్పుడు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి కలిగేలా చేయడమే మా లక్ష్యం అని వారు పేర్కొన్నారు. ఉర్దూ మీడియం విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైమానజ్, ఉపాధ్యాయ బృందం, మజ్లిస్ యువజన నాయకులు సయ్యద్, సమీర్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మంగనూరులో సమగ్ర ఆరోగ్య శిబిరం విజయవంతం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గురువారం నాడు మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న గారు సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య స్థితిని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం ద్వారా తెలుసుకోవాలనే ప్రధానఉద్దేశంతో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈరోజు నుంచి నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈరోజు ఈ ఆరోగ్య శిబిరంలో 142 మందికి 7 రకాల పరీక్షలు రక్తపోటు మధుమేహ, పరీక్షలతో పాటుగా టీబి కళ్ళే మరియు ఎక్స్రే, హిమోగ్లోబిన్ మరియు సుఖ వ్యాధులైన హెచ్ఐవి, సిఫిలిస్,హెపటైటిస్ –బి హెపటైటిస్ –సి వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చిరు వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య అవగాహన, మందులు అందజేశారు.ఈ పరీక్షల ద్వారా వారి ఆరోగ్యస్తాయి తెలుస్తుందని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లాదిశా మేనేజర్ రమేష్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం,పి.జ్యోతి,ఆశా కార్యకర్తలు శారద కృష్ణవేణి పద్మ బాలమణి అనిత నాగమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం

### - భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన చేసి ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు చర్యలు వేగవంతంగా చేపట్టాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం మొదటగా రాష్ట్రంలోని కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, భూ సమస్యల పరిష్కారానికై ఇటీవలే నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల అర్హమైన అన్నింటికి సానుకూలంగా పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త ఆర్. ఓ. ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు, ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం సంబంధిత వారికి నోటీసులు అందించి విచారణ చేసి పరిష్కారం చెయ్యాలని ఆయన తాసిల్దారుకు సూచించారు, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 15, వ తేదీ లోపు భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి 525 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులన్నీటిని ఆన్లైన్లో పొందుపరచడం జరిగిందని, దరఖాస్తుల పరిష్కారానికి దరఖాస్తుదారులకు నోటీసులు అందజేయడం జరిగిందని తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ జిల్లా కలెక్టర్కు వివరించారు.

# ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్డీఐలు వద్దు

### - ప్రభుత్వ ఎల్ఐసిని కాపాడాలని జూలై 9న సమ్మె - ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ జోనల్ నాయకులు జీ తిరుపతయ్య



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్డిఐ (ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్టెమెంట్) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులులు వద్దని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి జి తిరుపతయ్య డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఇన్సూరెన్స్ రంగాన్ని దెబ్బ తీసే విధానాలను ఉద్యోగులు ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నూతన విధానాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలం పార్లమెంటు సమావేశాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఎఫ్డిఐల వల్ల భారతీయ భీమారంగ సంస్థలపై విదేశీ కంపెనీల ఆదిపత్యం పెరిగి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్‌తో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్మికులకు ఉద్యోగులకు తీవ్ర నష్టం చేసే లేబర్ కోడ్‌లను ఉపసంహరించు కోవాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు ఉపసంహరించుకో వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన కార్యాలయాలు ఏర్పాటు ఎల్ఐసి సంస్థకు ఆటాన మస్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐసీఈయు హైదరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎల్ మద్దిలేటి, ఉపాధ్యక్షులు వి రాజేశ్వర్, మహబూబ్నగర్ శాఖ కార్యదర్శి జి కరుణాకర్ గౌడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సీడ్ పత్తి పై రైతులకు అవగాహన కలిగించిన సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి



**మల్దకల్ మెజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో గురువారం సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో సిడి పత్తి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీడ్‌పత్తిపై వస్తున్న పుకార్లపై మాట్లాడడం జరిగింది. అనంతరం మేము రైతులకు ఇచ్చిన కంపెనీలలో క్రిస్టల్ ర్యాలీస్, మైకో, నూజివీడు, శ్రీరామ, కావేరి, నార్త్ సిడి కంపెనీ వెరైటీలు రైతులకు ఇచ్చాను. నేను ఇచ్చిన కంపెనీలలో రైతులకు సీడ్ పత్తి పీకి వేయమని ఏ రైతుకు చెప్పలేదు, ఒక ఎకరాకు రెండు క్వింటాలు తీసుకుంటామని ఎక్కడా చెప్పలేదు. ఫెయిల్ అయిన రైతులతో 80 నుండి 89% జి ఓ టి వచ్చిన ఫెయిల్ అయితే రైతులు రీ జి ఓ టి పెట్టి మళ్లీ ఒకసారి కంపెనీ ద్వారా మాట్లాడి రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము. రైతులకు మా దగ్గర దాదాపు 25 సంవత్సరాలు పైగానే వందలాది మంది రైతులు సీడ్ పత్తి పండిస్తున్నారు. ఏ ఒకసారి కూడా ఎలాంటి నష్టము చేయలేదు. ఏదైనా కొద్ది శాతంతో ఫెయిల్ అయిన విత్తనాలను కంపెనీ వారితో మాట్లాడి దానికి తగిన విధంగా కన్సిడర్ ఇప్పిస్తున్నాను. పూర్తిగా మాత్రం రైతులకు అన్యాయం చేయడం లేదు. సీడ్ పత్తి కర్ణాటక వెళుతుందని అనవసరంగా రైతులలో ఆందోళన కలిగిస్తున్నారు. మన గద్వాల జిల్లాలో జిన్నింగ్ దేల్డింగ్ పర్మిషన్ లేనందున కర్ణాటకలో డెల్టింగ్ చేస్తున్నాము, ఒకప్పుడు మన జిల్లాలోని ఉండేది ఇక్కడ కొందరు అభ్యంతరం తెలపడంతో అక్కడకు వెళ్లడం జరిగింది. తిరిగి మన తాలూకా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో కంపెనీ వారితో మాట్లాడి త్వరలోనే ఉన్న జిల్లాకే జిన్నింగ్ డిలీటింగ్ తీసుకో చే ప్రయత్నంలో ఉన్నామని తెలియజేస్తున్నాము, మేము ఇచ్చే కంపెనీలలో రైతులకు ఎలాంటి నష్టం లేదు, రైతులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి మాకు పెట్టుబడి సాయం లేకున్నామేము పండిస్తామని రైతులు ముందుకు వస్తున్నారు. అయినా మేము కంపెనీ వారితో మాట్లాడి రైతులకు కంపెనీ ద్వారా కొంత వరకు పంట పెట్టుబడి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము, ఇక్కడికి వచ్చిన రైతులను మీ పత్రిక రిపోర్టర్లు కూడా తెలుసుకోవాల్సిందిగా కోరుతున్నాము. మేము ఇచ్చే కంపెనీ వల్ల ఎక్కడ రైతులను సీడ్ పత్తి పీకి వేయమని గాని రెండు క్వింటాలు తీసుకుంటామని గానీ చెప్పలేదని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులతో మాట్లాడగా రైతులు ఈ సిడి పత్తి వల్లనే మా కుటుంబాలు చాలా వరకు బాగుపడ్డాయి. సీడి పత్తి లేకపోతే మేము ఇంత డెవలప్ అయ్యే వారం కాదు అని రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గజ్జలన్న, ఉప్పరి నాగరాజు, బుర్ర నరసింహులు, తిమ్మప్ప, లక్ష్మన్న, రాముడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి విత్తనాల పంపిణీ కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా చేపట్టిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంధ్యారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రైతులతో విత్తనాలు పంపించేశారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, నల్లమల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రైతుల కోసం వడ్లు, జొన్నలు, రాగులు, కందులు, మినుములు మొదలగు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం రైతులకి ఎంతగానో ఉపయోగపడుతుందని, సాగునీటి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు అధిక దిగుబడి సాధించేందుకు ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బల్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఓ బిసి జిల్లా చైర్మన్ గిరి వర్ధన్ గౌడ్, బల్మూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచి నర్సింగ్ రావు,మాజీ ఎంపిటిసి ఖదీర్, మండల్ ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మశన్న, మరియు ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు శిక్షణ



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం తహసిల్దార్ ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ బన్సీలాల్ హాజరై బిఎల్ఓల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనీ బిఎల్ఓలకు తగు సూచనలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఎల్ఓలు అధికారుల సూచనల మేరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న బిఎల్వోలు అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ మరియు రఘు వర్ధన్ రెడ్డి, బిఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకం

### - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకమని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించి నిర్భయంగా ఓటు వేసేలా చూడడం ప్రభుత్వాధికారుల బాధ్యతని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిఎల్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సం.నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటిని సందర్శించి, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు దరఖాస్తులు పరిశీలించి. అర్హులైన పౌరుల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా బాధ్యతగా విధులు నిర్వహించాలని,ఓటరు నమోదు,జాబితా తయారీలో ఎలాంటి దోషాలు జరగకుండా పకడ్బందీగా తయారు చేయాలని, ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులే కీలకమని,వీరు ఓటర్లను ప్రత్యక్షంగా కలిసే అవకాశం ఉంటుంది, ఎన్నికల వ్యవస్థ పైన పౌరులకు సరియైన అవగాహన కల్పించడంలో బిఎల్వోలు బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బాకారము శ్రీనివాస్, డిటి సువర్ణ, శిక్షకులు ప్రకాష్,ఆర్ఐలు రామాంజనేయులు, గాయత్రి మండలపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించాలి

### - కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరి హారం త్వరగా అందించేం దుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరి గేలా చూడాలని కోరారు. ఎస్సీఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరి హారం బడ్జెట్ వచ్చిన వెంటనే చెల్లించాలని సూచించారు. ప్రతీమూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గత నెల 11న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన స్థానికంగా జరిగిన సమావేశంలో సూచించిన అంశాలను అందరూ పాటించాలన్నారు. ప్రతినెలా చివరి సోమవారం గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమస్య ఉన్నప్పుడు వెంటనే అధికా రులు స్పందించాలని ఆమె తెలిపారు. కాగా అంతకు ముందు సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య 2023 నుంచి 2025 వరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను వెల్లడిం చారు. సీ సెక్షన్ అధికారిని మాట్లాడుతూ 2023 లో నమోదైన 32 కేసులకు గాను 16 కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించడం జరిగిందని, 2024 లో నమో దైన 34 కేసుల్లో ఒక కేసుకు మాత్రమే నష్టపరిహారం చెల్లిం చడం జరిగిందని, 2025 లో ఇప్పటి వరకు నమోదైన 10 కేసులలో బాధితులకు బడ్జెట్‌లేని కారణంగా నష్టపరిహారం ఇంకా చెల్లింపు జరగలేదని తెలిపారు. చివరగా షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి మాట్లాడుతూ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్‌లు ఎక్కడా లేరని వివిధ శాఖల అధికారుల సర్వే ఆధారంగా కేంద్రానికి నివేదిక పంపించ డం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్సీ కార్పొరే షన్ ఈడీ ఖలీల్, డిపిఓ బిక్షపతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వరకు ఆపరేషన్ ముస్కాన్

### - బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జులై1 నుండి జులై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రెస్క్యూ టీమ్ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాల కార్మికులు పని చేసే ప్రాంతాల్లో వారిని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని హోటళ్ళు, పూల దుకాణాలు, మెకానిక్ షాపులు, నిర్మాణ రంగం, భిక్షాటన, ఇటుక బట్టీలు, ఇతర చోట్ల, ప్రమాదకర ప్రాంతాల లో పని చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి రెస్క్యూ టీమ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారి పై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికుల పిల్లలను బాలల సంరక్షణ కమి టీకి అప్పగించి వారి సంక్షేమంకు చర్యలు తీసుకోవాలని సూచించారు.బాలలు పాఠశాల, కళాశాలలో ఉండాలని, పనిలో ఉండవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా ల్లో, పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరాల లోపు, 14 నుండి 18 సంవత్సరాలలోపు బాలలను పనిలోపెట్టుకున్నా, వారిని లైంగికంగా వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారి కి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం అందించాలని అన్నారు. జులై 1 నుండి జులై 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ లో తప్పి పోయిన, నిరాదరణ కు గురైన, పని లో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు. గుర్తించిన బాల కార్మికుల సంరక్షణ, వారికి విద్య అందించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి డి.ఇందిరా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ , డీసీపీఓ, రెస్క్యూ టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల బాలల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### - శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన, విద్యా సదుపాయాలు, ప్రత్యేక పరికరాలు వసతులపై సమీక్ష ప్రత్యేక అవసరాల బాలలకు మరింత మెరుగైన సేవలపై దృష్టి, ప్రత్యేక అవసరాల బాలలకు ప్రభుత్వం అండగా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు మెరుగైన విద్యతోపాటు, ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో చక్కగా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ భవిత కేంద్రం ఐ ఆర్ పి టీచర్లను ఆదేశించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం తెలకపల్లి మండల కేంద్రంలోని భవిత (ప్రత్యేక అవసరాల బాల బాలికల జిల్లా వనరుల కేంద్రం) కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం పరిశీలించారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు అందిస్తున్న విద్యా సదుపాయాలు, కల్పించిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాలల పట్ల సానుభూతితో కూడిన దృష్టితో కార్యక్రమాలు చేపట్టాలి. వాళ్లకు నాణ్యమైన విద్యతో పాటు, శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి సేవలు అందించాలి. వీటి ద్వారా వారికి ఇతర పిల్లల సరసన ఉండే విధంగా అభివృద్ధి కల్పించాలి, అని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం భవిత కేంద్రంలో 20, మంది విద్యార్థులు థెరపీకి అవసరమైన పరికరాల ఇటీవలే రెండు లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు .విద్యార్థులకు నాణ్యమైన సేవలందించేందుకు సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అనంతరం కలెక్టర్ అక్కడి బోధనాసిబ్బంది, థెరపీ సిబ్బందితో చర్చించారు. వారి నుండి భవిత కేంద్ర పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రత్యేక అవసరాలున్న బాల బాలికలకు అన్ని విధాలుగా అండగా ఉండేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. వారి బోధనకు అవసరమైన ఉపకరణాలు, టెక్స్‌బుక్స్, స్పెషల్ కౌన్సిలింగ్, టెక్నాలజీ ఆధారిత సదుపాయాలు అందించేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారి ఎదుగుదలకు తోడ్పాటున అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్ జాకిర్ ఆలి, యంఈఓ శ్రీనివాస్ రెడ్డి భవిత కేంద్రం కోఆర్డినేటర్, బాల నరసింహ, ప్రత్యేక అవసరాలు ఉపాధ్యాయుడు శేఖర్ ఉన్నారు.

## బాలికలు విద్యారంగంలో ముందుకు పోవాలి

### - జిల్లా, మండల స్థాయిలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు నగదు ప్రోత్సాహం అందజేత



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో తెలుగు మాధ్యమ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయిలో, మరియు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు, తల్లిదండ్రులకు, గ్రామపంచాయతీ, పాఠశాల నిర్వహణ కమిటీ, మరియు పాఠశాలకు సత్కారంలో భాగంగా, విఐపి విలేజెస్ ఇన్ పార్ట్నర్షిప్ గ్రామీన భాగస్వామ్య నిర్వాహక సంచాలకులు డాక్టర్ నాగేంద్ర స్వామి 5000 నగదుప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి రాష్ట్ర బాలల హక్కులపరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీత దయాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు సన్మానించడం జరిగింది.కనిమె ట్ట గ్రామానికి చెందిన మన్యంకొండ జానకమ్మ కూతురు వైష్ణవి 563 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచినందుకు ప్రశాంస పత్రం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి విద్యాధికారి అబ్దుల్గని, మరియు పాలెం ప్రధానోపాధ్యాయులు ఎస్. భాస్కర్, కనిమెట్ట గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాదంరాణి పరమేష్, మాజీ వార్డ్ సభ్యుడు సురేష్, తెలంగాణ ఉద్యమకారుడు మహేష్, మండల్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల గ్రామంలోని అంగన్వాడి సెంటర్ను సందర్శించిన ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని చిట్యాల గ్రామపంచాయతీ నందు గల అంగన్వాడి సెంటర్ను ఎంపీడీవో రాఘవ సందర్శించారు. పిల్లలు సక్రమంగా సెంటర్కు హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్కి సూచించారు. అంగన్వాడి సెంటర్కి నెలవారీగా రావలసినటువంటి సరుకులు సక్రమంగా వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేసుకుంటున్నా లబ్ధిదారుల ఇండ్లను సందర్శించి త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్ర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## అక్షయ పాత్ర భోజనం అందించడం పట్ల హర్షం



**పాలమూరు మేజర్న్యూస్:** అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య అన్నారు. హత్నూర్ మండలం తాటికొండ హై స్కూల్, పి ఎస్ హరిజనవాడ పాఠశాలలకు అక్షయపాత్రను ప్రారంభించాలని గత మూడు నెల్ల కింద కలెక్టర్ ద్రుష్టి కి తీసుకెళ్ళామని, అధికారులు స్పందించి భోజనం అందించడం సంతోష కరమన్నారు. గురువారం తాటికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా ఏర్పాటు చేసిన మధ్యలో భోజనం ఇంకా ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయందిర బోయికి విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### - టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకీ రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ. మేజర్న్యూస్:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి. అని. టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి సూచించారు. గురువారం మండలకేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు టాస్క్,ఐక్యత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ 8 ల్యాబ్ టాబ్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటి ప్రపంచంలో ఉన్నతస్థాయికి చేరాలంటే ప్రతి ఒక్కరూ కంప్యూటర్ విద్యలో పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంతో ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం చేసే అవకాశాలు లభిస్తాయన్నారు. ఉన్నత చదువులతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే జీవితంలో స్థిరపడడం సులువు అవుతుందన్నారు. ఇప్పటికే పాఠశాలలో ఐక్యత ఫౌండేషన్ ద్వారా మరుగుదొడ్ల మరమ్మతులు చేపించడం జరిగిందని, ముందు ముందు పాఠశాలకు అవసరమైన మరికొన్ని కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తామని ఆయన తెలిపారు. పాఠశాలకు ల్యాప్ టాప్ లు అందించిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలవ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణరత్నం, మాజీసర్పంచ్ దశరథ్ నాయక్, లాలునాయక్, నర్సింగ్ నాయక్, ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ ,కొండల్ యాదవ్, శ్రీపతి, రఘుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్జకొల్లు విద్యార్థినికి నగదు పారితోషకం అందజేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



**మదనాపురం మేజర్ న్యూస్:** వనపర్తి, జిల్లా కేంద్రం లో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులోలో జరిగిన కార్యక్రమంలో 2025 మార్చి లో నిర్వహించబడిన పదవ తరగతి పరీక్షల యందు మదనాపురం మండలం బాలికల విభాగంలో మొదటి స్థానాన్ని పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అజ్జకొలు, విద్యార్థిని కుమారి దివ్య కు విఐపి సంస్థ వారు గురువారం రోజు 25 వేల నగదును జిల్లా విద్యాశాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ గని గ బహుమతి అందజేసినట్లు మండల విద్యాధికారి షేక్ ఫరూక్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని మాట్లాడుతూ బాలికలవిద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించిందని దానితోపాటు వీఐపీ లాంటి స్వచ్ఛంద సంస్థ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వనపర్తి జిల్లాలో బాలికలు విద్యలో ముందు ఉంటారని ఆకాంక్షించారు. 25000బహుమతిగా అందజేశారు. బాలిక విద్యను ప్రోత్సహించే క్రమంలో భాగంగా 5000 నగదు, 20 వేలు డిపాజిట్ బ్యాంకులో, జమ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్, అజ్జకొల్లు మాజీ సర్పంచ్ లు, కురువ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవర్గంలోని వివిధ మండలాలలోని గ్రామాలకు సంబంధించిన 121 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల బతుకులు మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ చిత్తశుద్ధి చాటుకుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో ఒక నమ్మకం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, సంధ్యారెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్, భూపతిరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, యాట నరసింహ, రాహుల్, మోతిలాల్ నాయక్, సంతు యాదవ్, శ్రీకాంత్, శ్రీకాంత్ నేత, భూపాల్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, ఆంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వండి పరిశుభ్రత మైన వాతావరణంలో వడ్డించాలి

### - వర్షాకాలం కావున పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండాలి కాంప్లెక్స్ జడ్పీహెచ్ఎం ప్రతాప్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ పాఠశాలలను జిల్లా ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ( డిసిఈబి సెక్రటరీ) ప్రతాప్ రెడ్డి మండల పరిధిలో దోర్నాల మరియు గుర్రంపల్లి, సోంపురం తదితర పాఠశాలలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీల వారికి వంట గదిలో ఉండే కూరలు, ఆకుకూరలు విద్యార్థుల కోసం శుభ్రంగా కడగాలని మరియు వారానికి మూడు గుడ్లు కచ్చితంగా పెట్టాలని, మెనూ ప్రకారము మధ్యాహన్న భోజనము వండి, పరిశుభ్రత వాతావరణం లో విద్యార్థులకు వడ్డించాలని, వంటవారు కూడా శుభ్రత పాటించి వంటలను శుభ్రంగా ఎప్పటికప్పుడు వేడిగా శుభ్రంగా ఉండాలని తెలియజేశారు. అలాగే పాఠశాలల దగ్గర అపరిశుభ్రత వాతావరణం ఉండకుండా పాఠశాల చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛ కార్మికులకు తెలియజేయడం జరిగింది. వర్షాకాలము కావున పాఠశాల చుట్టుపక్కల ఎటువంటి గడ్డి మొక్కలు, పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు తీసివేయాలని స్వచ్ఛ కార్మికులకు చెప్పారు. అలాగే పిల్లలను శుభ్రతగా ఉండేటట్టు, భోజన సమయం లో చేతులు శుభ్రంగా కడుగుకొని భోజనము చేసే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నూరు శాతంప్రతిరోజు పూర్తి చేయాలని, బేస్ లైన్ పరీక్ష ఫలితాలు త్వరగా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే సోంపురంలోని శిథిలావస్థలో ఉన్నవంట రూమును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉన్నత అధికారులకు వ్రాత పూర్వకంగా తెలియచేయండి అని సూచించినారు.సిఆర్పి నరసింహులు కూడా ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించిన ఎంఈఓ



**మక్తల్ మేజర్ న్యూస్ :** క్రీడా పాఠశాలకు ఎంపికల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ జి పి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయురాలు దీప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల ఎంఈఓ అనిల్ గౌడ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ...మండల కేంద్రంలో జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ విశ్రాంత పిఈటి గోపాలం 15 రోజులపాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో గత నెల జిల్లాలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపీపీస్ జీపీ మక్తల్ పాఠశాలలో 4 వ తరగతి కి చెందిన ఈశ్వర్ వెన్నెల ఎన్నికవ్వడం జరిగిందని ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ అనిల్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దీప, కే.అశోక్, బాబు, శ్రీవిద్య ఆర్ కే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మెమెంటో మోడల్స్ ను అందించిన తహసిల్దార్ సతీష్ కుమార్



**మక్తల్ మేజర్ న్యూస్ :** జాతీయ, అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం జూన్ 30 ను పురస్కరించుకొని తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అడ్వైజర్ బి. గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన జిల్లా స్థాయి బాలికల ఖో ఖో పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని బాలికలు పాల్గొని ,క్రీడా ప్రతిభను ,క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జిల్లా స్థాయిలో పాల్గొన్న 12 జట్లను ఓడించి ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రైస్ మనీ, మెమొంటో,మెడల్స్ ను అందుకున్నట్లు జిల్లా పరిషత్ పాఠశాల కర్ని పిడి .బి.రూప విలేకరుల సమావేశంలో తెలిపారు. అలాగే కర్ని బాలికలు శశిరేఖ ,శివాని, రోషిని క్రీడా ప్రతి భను చాటి ఉత్తమ క్రీడాకారులుగా ఎంపికై, అలాగే పిడి బి.రూపను కూడా తాసిల్దార్ సతీష్ కుమార్, బి.గోపాలం ద్వారా ఘనంగా సన్మానించి అభినందించినట్లు బి.రూప తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కోళ్ల వెంకటేష్, బి.గోపాలం, విష్ణువర్ధన్, బి.రూప, సౌమ్య,అమ్రేష్, రమేష్, మంజుల పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా అసంబద్ధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న చేపట్టనున్న సమ్మె నోటీసును ఏఐటి యూసి రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ సంపత్ కుమార్ కు అందజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు కార్పొరేట్ కంపెనీల గుత్త.పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను, విధాన నిర్ణయాలను మారుస్తూ కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని,కార్మిక వర్గం సర్వం హక్కులు కోల్పోయి యజమాన్యాల దయా దాక్షిణంపై ఆదపడుతూ మోకరిల్లే విధంగా అనేక అంశాలు లేబర్ కోడ్ లో ఉన్నాయని అన్నారు. వీటికి నిరసనగా జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ వైద్య రంగ కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు బి.చెన్నయ్య, సీనియర్ నేత మొగులన్న,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**ధన్వాడ మేజర్‌న్యూస్:** ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎన్ఎస్ఈయూఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వింజమూరు దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా 15000 గ్రామ శాఖ అధ్యక్షులతో జరిగే సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు.

## కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర

- లేబర్ కోడ్లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారు
- కేంద్రానికి కార్మికులకు ఉపాధి భద్రత ఆరోగ్య విషయంలో బాధ్యత లేదు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ



**ధరూర్ మేజర్‌న్యూస్:** అంబేద్కర్ సర్కిల్ వద్ద కేంద్ర బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగానే జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. గురువారం ధరూర్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను ఎటువంటి చర్చ లేకుండానే కేంద్రం నిరంకుశంగా రద్దు చేసింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019లో పార్లమెంట్ లో ఆమోదించుకున్న కేంద్ర ప్రభుత్వం, పారిశ్రామిక వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్,విధి నిర్వహణలో భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ను 2020 సెప్టెంబర్‌లో కనీస చర్చకు అవకాశం ఇవ్వకుండా ఆమోదించుకుందన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు లేబర్ కోడ్ లకు కు వ్యతిరేకంగా బాయ్ కాట్ చేసినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశంగా లేబర్ కోడ్ లను ఆమోదించుకొని కార్మిక వర్గ హక్కులను కాలరాసిందని విమర్శించారు. 2019లో కరోన వంటి మహమ్మారితో దేశ కార్మిక వర్గం ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో దొడ్డిదారిన ఏటువంటి చర్చ లేకుండా నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు .కేంద్రానికి కార్మికుల ఉపాధి భద్రత ఆరోగ్యం విషయంలో కనీస బాధ్యత లేకుండా ఇష్టారీతిలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ద్వారా రక్తం చిందించి సాధించుకున్న హక్కులను అప్రజాస్వామికంగా రద్దు చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల ద్వారా, పోరాడి సాధించుకున్న హక్కులు నిలబెట్టుకునేందుకు కార్మికులు సమిష్టిగా చేసే ఏ చర్యనైనా నేరం కిందికి మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో కార్మిక నాయకులు కార్మిక సమస్యలను లేబర్ డిపార్టుమెంటు దృష్టికి తెచ్చినందుకు తప్పుడు కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుదారులకు కార్మికులను బానిసలుగా మార్చేందుకు మాత్రమే లేబర్ కోడ్ లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారని విమర్శించారు. కావున లేబర్ కోడ్‌ల రద్దు కొరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ధరూర్ మండల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. దరూరు మండల సీఐటీయు నాయకులు మేకల నర్సింహా మోష టియుసిఐ నాయకులు రంగన్న, హమాలీ గ్రామ పంచాయతీ కార్మికులు శంకరన్న సవారన్న బజారమ్మ మహేశ్వరీ రంగన్న గ్రంథాలయ కార్మికుడు గోవిందు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక ఏం.ఏ.ఎల్.డి కళాశాలలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 79 గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జూలై 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి రోజు 50 మంది బిఎల్వోలు ఈ శిక్షణలో పాల్గొంటారని,ఇందులో ఫారం 6 (ఓటర్ల నమోదు),ఫారం 7 (పేర్ల తొలగింపు), ఫారం 8 (వివరాల సవరణ) పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనునట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో బిఎల్వోలు కీలక పాత్ర పోషిస్తున్నారని,వారు తమ విధులను పూర్తి స్థాయిలో బాధ్యతతో నిర్వహించాలని అన్నారు.ఓటర్ల జాబితాను ముందు ఉంచుకొని వాటిని క్షుణంగా పరిశీలించి ఏదైనా తప్పులు ఉంటే సవరించాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని పేర్కొన్నారు.ఫారం 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు,ఫారం 7 ద్వార పేర్ల తొలగింపు, ఫారం 8 ద్వారా వివరాల సవరణలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. బిఎల్ఓలు తమ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పు ఒప్పులు ఉన్న మార్పులు చేర్పులు ఉన్న, మరణించిన వారి పేర్లను తొలగించాల్సి ఉన్న వాటిని సరిచూసుకొని ఓటరు జాబితాను సవరించుకోవాలని సూచించారు. సరళమైన ఓటరు జాబితా అందుబాటులో ఉంటే ఎన్నికల సమయంలో ఇబ్బందులు ఉండవని సూచించారు.ఓటరు జాబితా సరి చేసుకోవడంలో బిఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,మాస్టర్ ట్రైనర్ అశోక్,నరేష్ సీనియర్ అసిస్టెంట్ నగేష్,రెవిన్యూ సిబ్బంది,బూత్ లెవెల్ అధికారులు,పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలి జిహెచ్ఎం డి గౌరీ శంకర్





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఉప్పేరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డి. గౌరీశంకర్ కాంప్లెక్స్ సి.ఆర్పి అజం పాషా మండల పరిధిలో ప్రాథమిక పాఠశాల ఖమ్మంపాడు మరియు మండల పరిషత్ హైస్కూల్ గార్లపాడు పాఠశాలలను సందర్శించడం జరిగింది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీల వారికి వంట గదిలో ఉండే పాత్రలను శుభ్రంగా కడిగి వంట చేయాలని మరియు వారానికి మూడు రోజులు గుడ్లు కచ్చితంగా పెట్టాలని, మెనూ ప్రకారము మధ్యాహ్న భోజనము వండి, పరిశుభ్రత వాతావర ణంలో విద్యార్థులకు వడ్డించాలని, వంట వారు కూడా శుభ్రత పాటించి వంటలను శుభ్రంగా ఎప్పటికప్పుడు వేడిగా వండి వడ్డించాలని తెలియజేశారు. లిప్ మరియుఎఫ్.ఎల్.ఎన్ బేస్‌లైన్ పరీక్షలకు సంబంధిం చిన పేపర్లను మూల్యాంకనం చేసి ఆన్లైన్లో ఎంట్రీ చేయవలసిందిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు తెలిపారు. గార్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఖమ్మంపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమసుందర్ రెడ్డి పాఠశాల లోని మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కు ను చెల్లించుకున్న మంత్రి వీరాఅభిమాని : హాజరైన మంత్రి సతీమణి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** తను అభిమానించే నాయకుడుకి మంత్రి పదవి వస్తే తన ఇష్ట దైవమైన మాగనూర్ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి 101 టెంకాయలను మొక్కుగా చెల్లిస్తానని మంత్రి ప్రియ శిష్యుడు మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు వేణు గౌడ్ మొక్కు కార్యక్ర మంలో భాగంగా గురువారం స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కుతీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమ ణి వాకిటి లలిత శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో అర్చకులు వాదిరాజ్ బన్నయ్య, వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు అందజేశారు. అనంతరం మంత్రి సతీమణికి ఆలయ కమిటీ కోశాధికారి కే కృష్ణయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ , అలయ పుజారి ప్రభు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముష్టి లక్ష్మన్న వాకిటి శ్రీనీవాస్, మాజి సర్పంచ్ రాజు, బి రవి కుమార్, హేమ సుందర్, పూజా శివు, కొత్తపల్లి నరసింహ, వర్కుర్ నరసింహ, టప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్. పాఠశాలలకు కు దీటుగా విద్యను అందించడమే లక్ష్యం



వెల్దండ. మేజర్ న్యూస్ : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలన్నదే తమ లక్ష్యం అని . మండల కేంద్రంలోని. బాలికల ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుగుణ అన్నారు. గురువారం పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన 20 మంది విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చక్కటి వేషధారణలో చేసిన సంస్కృత కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యార్థులకు చక్కటి బోధన అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి. మురళీమోహన్ రావు . విజయ.లావణ్య. రామేశ్వరమ్మ. లక్ష్మీ,సుహాసిని అనిత. సిబ్బంది మహేశ్వరి తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.రాజేంద్రప్రసాద్ యాదవ్ చేతుల మీదగా శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.రాజేంద్రప్రసాద్ యాదవ్,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్,శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి రాములు, టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు,టౌన్ జనరల్ సెక్రెటరీ శ్రీను,మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, బహుజన రమేష్,రవి, తిరుపతయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రతలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలి



లింగాల మేజర్ న్యూస్ : పచ్చదనం పరిశుభ్రత పై విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరిని భాగస్వామలను చేస్తూ అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. గురువారం లింగాల లోని మండల విద్యా వనరుల కేంద్రంలో స్వచ్ఛ పర్యవేక్షణ బృందం సభ్యుల సందర్శనపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని అన్నారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత లో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. స్వచ్ఛ పర్యవేక్షణ బృందం సభ్యులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పౌష్టికాహారం పాఠశాల ఆవరణలో పచ్చదనం పరిశుభ్రతపై తనిఖీలు చేపడతారని గుర్తు చేశారు. ప్రతి పాఠశాలలో బాలురకు, బాలికలకు వ్యక్తిగత మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత నిర్వహణ, ఇంకుడుగుంతలు, సానిటేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతల వల్ల ఏర్పడిన ప్రయోజనాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం వంటగది పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించే విధంగా చూడాలన్నారు. అనంతరం యుడైస్ పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది హరిలాల్, సాయికిరణ్ ,విష్ణు, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జులై 4న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా భూ సదస్సును జయప్రదం చేయండి



ఉప్పునుంతల మేజర్ న్యూస్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 4న జిల్లా కేంద్రంలో జరిగే భూ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు గురువారం నాడు ఉప్పునుంతల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు పరిష్కరించాలని, పేదలు సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు భూభారతి చట్టంలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము సర్వే చేసి మిగులు భూములు పేదలకు పంచాలన్నారు. ఆక్రమణలకు గురైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని కోరారు. ధరణి, భూభారతి వంటి చట్టాలు పేదలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. రేపు జరిగే భూ సమస్య లపై భూ సదస్సును భూ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కేసు మల్ల సైదులు, మండల నాయకులు పానుగంటి చిన్న రవి, కంచె హుస్సేన్, రాములు, వెంకటయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందనగా ఎస్ఐ విక్రమ్



నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల కేంద్రాన్ని దాయపంతులపల్లి గ్రామాన్ని కలిపే రోడ్డు తాళ్లవాగు సమీపంలో రోడ్డుకు ఇరువైపులా భారీగా చెట్ల కొమ్మలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, గురువారం సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురితమైన"ప్రమాదాలకు నిలయంగా మూలమలుపు రోడ్డు"అనే కథనానికి మండల ఎస్ఐ విక్రమ్ తక్షణమే స్పందించి గురువారం ఆ ప్రాంతానికి స్వయంగా వెళ్లి అక్కడ ఉన్నటువంటి చెట్లను తొలగించి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.ఎస్ఐ విక్రమ్ స్పందన,పనితీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె నోటీస్




ఉప్పునుంతల మేజర్ న్యూస్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో గురువారం నాడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో మోహన్ లాల్ గారికి జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల బాధ్యులు చింతల నాగరాజు, సిఐటియు నాయకులు కేసు మల్ల సైదులు, పానుగంటి చిన్న రవి, గ్రామపంచాయతీ కార్మికులు ఆలూరి రమేష్, చిక్కుడు రామచంద్రయ్య, బాల లక్ష్మమ్మ, నవనీత, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాల ను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాల, కళాశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు ?.. వారికి సరిపడా బెడ్స్( మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా? లేదా ? అని ప్రిన్సిపల్ ను అడిగారు. విద్యార్థినిలు నిద్రించే గదుల్లోకి వెళ్లి బెడ్స్ ను పరిశీలించారు. పాఠశాలలో ఇతర మౌలిక వసతి, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడి మెను ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.

## మా గ్రామానికి అంగన్వాడి ఏర్పాటు చేయాలి..!



కేటిదొడ్డి మేజర్ న్యూస్: మండలం తూర్పు తాండ గ్రామంలో ఇప్పటివరకు కూడా అంగన్వాడీ కేంద్రం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. అంగన్వాడి భవనము లేక బాల్య విద్యార్థులు, ఆరుబయటే ఆడుకుంటున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కాస్త అక్షర జ్ఞానం నేర్పి, పౌష్టికాహారం అందించే వయసులో సరైన వసతులు లేకపోవడం దారుణమన్నారు. ఉన్నత అధికారులు, ప్రభుత్వం స్పందించి అంగన్వాడి భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సమ్మేళన సభ జయప్రదం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ ఫాయిమ్



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: హైదరాబాద్ మహానగరంలో నేడే (శుక్రవారం) స్టేడియం నందు జరిగే కాంగ్రెస్ పార్టీ సమ్మేళన సభకు ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరై ప్రజాపాలన ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రసంగం చేస్తారు. టిపిసిసి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య,రాష్ట్ర జనరల్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ ఫాయిమ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి శెక్షావల్లీ ఆచారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే సమ్మేళన సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సభకు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల, తాలుకా, జిల్లా, బ్లాక్, మహిళా, యువజన, విద్యార్థి అధ్యక్షులు ఈ సభలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, నల్లారెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, ధరూర్ రవి,ఐత్తిపురం వెంకట్రామిరెడ్డి, గౌస్,సద్దనోముపల్లి గోపాల్ తదితరులు ఉన్నారు.

## ఉప్పునుంతల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ఉప్పునుంతల మేజర్న్యూస్: అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఉప్పునుంతల మండల కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఉప్పునుంతల మండల ఫోటోయూనియన్ అధ్యక్షులుగా బొల్లు శివ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, కోశాధికారిగా శ్రీను లను ఉప్పునుంతల మండల ఫోటోగ్రాఫర్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా అధ్యక్షులు తాటికొండ గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురవి కృష్ణ, తాలూకా కోశాధికారి నాయకపు సలేశ్వరం, ఉపాధ్యక్షులు కోట్ల భీమయ్య, ఇమ్మడి చందన్ కుమార్, ప్రచార కార్యదర్శి పిల్లి బాలరాజు, కార్యదర్శి అఖిల్, కార్యవర్గ సభ్యుడు పెరుమాళ వెంకటయ్య, ఫోటో గ్రాఫర్స్ లక్ష్మణ్, రామస్వామి, సైదులు, పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూర్ రాములు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్: నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వెపూర్ రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నియోజక వర్గంలో కానీ నారాయణపేట మండలంలో కానీ ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి తీసుకువచ్చిన పనులనే నేడు ఎమ్మెల్యే కొత్తగా శిలాఫలకాలు వేసి ప్రారంభిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ కోటకొండ మండల ఏర్పాటు ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే కోటకొండను మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 69జిఓ కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా చిత్తశుద్ధి ఉంటే నారాయణపేట మండలంలోని ప్రతిగ్రామానికి సాగు నీరు అందించేలా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

# సోషల్ మీడియాలో మతాల ను కించపరుస్తూ పోస్టులు చేస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : నారాయణపేట జిల్లా పరిధిలో ఒక మతాన్ని ఇంకో మతం వారు కించపరు స్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం ఉదయం నారా యణపేట జిల్లా పరిధిలో 2023 సంవత్సరం నుండి 2025 వరకు పలు సామాజిక మధ్యమాల్లో (ఫేస్బుక్, ట్విట్ట ర్, ఇన్స్టాగ్రామ్, వాట్సా ప్) లలో ఇతర మతాలను కించ పరుస్తూ సుమారు 20 పైగా పోస్టులు చేసిన యువకులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగే ష్ గౌతమ్ కౌన్సిలింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పండుగలను దృష్టిలో ఉంచు కుని జిల్లా పరిధిలో సోషల్ మీడియాలో ఒకరి మతాన్ని ఇంకొకరు ద్వేషిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయ దం వల్ల మత ఘర్షణలకు దారితీస్తుందని అలాంటి సెన్సిటివ్ విషయాలను సహించేది లేదని అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకు ని జైలుకు పంపించడం జరు గుతదని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదని యువకులకు సూచించారు. కొంతమంది అనుకోకుండా సోషల్ మీడి యాలో వచ్చిన పోస్టులను గమనించకుండా వెంటనే ఫార్వర్డ్ చేయడం జరుగు తుందని అలాంటి వారి పై సోషల్ మీడియా కేసులు నమోదు చేయడం జరుగు తుందని తెలిపారు. ప్రజలు ఇక పై సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని క్షుణ్ణం గా పరిశీలించిన తర్వాతనే ఇతరులకు షేర్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియాని పోలీసులు నిరంతరం 24X7 పరిశీలిస్తుంటారని, సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టు లు చేసిన ఫార్వర్డ్ చేసిన జాగ్ర త్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య,ఎస్ బి ఎస్సై నరేష్, ఎస్సై లు రాముడు, భాగ్యలక్ష్మి రెడ్డి, రాము, బాలరాజు, విజయ్ కుమార్, ఏ ఎస్సై లు, కేసులు నమో దైన యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం అత్యవసరం ప్రతి ఇంట్లో టాయిలెట్ వినియోగం పెంపు గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామపంచాయతీకి స్పష్టమైన లక్ష్యాలు, ప్రతి గ్రామంలో 100% ఓడిఎఫ్‌ప్లస్ అమలు జరగాలని, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్య సాధనకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు మరియు పరిశుభ్రత అందించడమే ప్రస్తుత ప్రధాన లక్ష్యమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా, గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పరిశుభ్రతతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానం కల్పించాలంటే త్రాగునీరు, పారిశుద్ధ్యం అత్యంత కీలకం. దీనికి సంబంధించి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందుబాటులోకి రావాలి. పైపులైన్ ద్వారా వచ్చే నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని అన్నారు. అదేవిధంగా, గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్, కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంట్లో టాయిలెట్ల వినియోగం పెరగాలి. పారిశుద్ధ్య పరిరక్షణలో గ్రామ పరిధిలో ప్రముఖ భూమిక పోషించాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో పారిశు ద్ధ్య, త్రాగునీరు మరుగుదొడ్ల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య మౌలిక వసతులను పెంపొందించడంలో, ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డీఈఓ రమేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, పంచాయతీ రాజ్ ఈఈ విజయ్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి బ్యాంకులు భాగస్వాములవ్వాలి - కలెక్టర్



నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాలకు బ్యాంకులు పూర్తి సహకారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజన్‌కు అనుగుణంగా బ్యాంకులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందచేసి వారి ఆర్థికాభ్యున్నతికి తోడ్పా టునందించాలని ఈ విషయంలో బ్యాంకర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వాలు అర్హులైన వారికి అనేక సంక్షేమ పథకాల కింద రుణాలను మంజూరు చేస్తున్నాయని వాటిని లబ్ధిదారులకు చేరేలా బ్యాంకర్లు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరా మహిళ శక్తి రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ లను దీంతో పాటు విద్యార్థులకు సంబంధించి వారి ఉన్నత చదువులకు విద్యారుణాలను అత్యధిక సంఖ్యలో మంజూరు చేయాలని ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు చూపకుండా ఉంటే ఎంతో వారికి మంచి భవిష్యత్తును అందించిన వారమవుతామని కలెక్టర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను వందశాతం పూర్తిచేయాలని జిల్లా రుణాల మంజూరులో జిల్లా ప్రగతి సాధించాలని, పెండింగ్ లక్ష్యాలను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. నిజమైన లబ్ధిదారులను ఆదుకోవాలని, వారి ఆర్థిక వికాసానికి తోడ్పడాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకర్లు లబ్ధిదారులకు సంబంధించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని, తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తిరస్కరించేటప్పుడు కారణాలను దరఖాస్తుదారునికి తెలియచేయాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పీఎంఈజీపీ, ముద్రా లోన్స్ తదితర పథకాలకు రుణాల మంజూరులో వాటిని కూడా పూర్తిచేయాలని ఆదేశించారు. జులై 15వ తేదీన నిర్వహించే దిశ సమావేశానికి రుణాల వివరాల పూర్తి సమాచారంతో అందరు బ్యాంక్ అధికారులు హాజరు కావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్, దేవ సహాయం, నాబార్డ్ డి.డి.యం మనోహర్ రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ రాములు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, డిఆర్డిఓ పిడి చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని, రాజేశ్వరి, డీఈఓ రమేష్ కుమార్,ఈడి ఎస్సీ కార్పొరేషన్ రామ్లాల్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నాజిమ్ అలీ అప్సర్ , జిల్లా మత్స్య శాఖ అధికారిని రజిని జిల్లాలోని వివిధ శాఖల బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ 2025ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## - రెండు రోజులపాటు జరగనున్న పోలీసు జోనల్ డ్యూటీ 2025



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జోనల్‌డ్యూటీ మీట్ 2025నీ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ ప్రారంభించారు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 150 మంది పోలీస్ ఆఫీసర్స్ వివిధ విభాగాలకు చెందిన కాంపిటీషన్స్‌లో పాల్గొనడం జరిగింది, ఐదు జిల్లాలు నారాయణపేట గద్వాల్ వనపర్తి మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ ఈ ఐదు జిల్లాలకు సంబంధించిన పోలీస్ అధికారులు అందరూ వివిధ విభాగాలలో వారి యొక్క నైపుణ్యతను ఎగ్జామ్ రూపంలో చూయించడం జరుగుతుంది. గురువారం మొదలై, శుక్రవారంతో ఈ యొక్క జోనల్ డ్యూటీ మీట్ 2025 ని క్లోజ్ చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు వాళ్ల యొక్క కనబరిచిన ప్రతిభను బట్టి వారు నెక్స్ట్ స్టేట్ లెవెల్ కి వెళ్తారని తెలిపారు... ఈరోజు జరిగిన జోనల్ లెవెల్ పోలీస్ కాంపిటీషన్స్‌లో అన్ని విభాగాలలో పోలీస్ ఆఫీసర్ సూచిస్తున్న నైపుణ్యాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. శుక్రవారంజరగబోయే పోలీస్ జోనల్ 2025 డ్యూటీమీట్ క్లోజింగ్ ప్రోగ్రాంకి ముఖ్యఅతిథిగా డీఐజీఎల్ఎస్ చౌహాన్‌తో పాటు 04 జిల్లాల ఎస్పీలు వస్తున్నారు అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# క్షయ వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వెంటనే చికిత్స అందించాలి

## - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మీ



నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్: అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి గుర్తించిన వెంటనే చికిత్స అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి పర్యవేక్షణ సిబ్బందికి సూచించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షయ వ్యాధి అనుమానితులను, పొగ మరియు మద్యపానం చేసే వారిని, తక్కువ బరువు ఉన్న వారిని, ఇంతకుముందు క్షయ వ్యాధి చికిత్స తీసుకున్న కుటుంబ సభ్యులను గ్రామాలలో నిర్వహించే ఆరోగ్య క్యాంపులకు తరలించి పరీక్షలు నిర్వహించి వెంటనే చికిత్స ప్రారంభించాలని డిఎంహెచ్ఓ., పర్యవేక్షణ సిబ్బందికి సూచించారు. గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పోషకాహార కిట్ ను అందజేయాలని, సంపూర్ణ చికిత్స తీసుకునే విధంగా క్షేత్ర సాయి సిబ్బంది ఫాలో అప్ చేయాలని తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి అభాకార్డ్(ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) లను జనరేట్ చేయాలని, అబాకార్డు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాకాలంలో వచ్చే దోమ కాటు వ్యాధి లేని డెంగ్యూ, చికున్ గున్య, మలేరియా వ్యాధుల నివారణ చర్యల గురించి , ప్రతి శుక్రవారం ప్రజలందరూ వారి ఇంటిలో డ్రై డే పొడి దినం పాటించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని, గత సంవత్సరం డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలని , ఇతర శాఖల సహకారం తీసుకోవాలని తెలియజేశారు. గర్భం దాల్చిన వారందరిని 12 వారాలు లోపు నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా గర్భవతులలో రక్తహీనతను అరికట్టాలని, తప్పనిసరిగా తాలూకా మరియు జిల్లా కేంద్ర ఆసుపత్రులలో ఉన్న గైనకాలజిస్ట్ చే పరీక్షించాలని, హెల్ప్ డెస్క్ సహకారం తీసుకోవాలని పరిరక్షణ సిబ్బందికి డిఎంహెచ్ఓ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ కృష్ణమోహన్, డిపిఓ రేనయ్య, ఏపీవోలు ఆర్ శ్రీను, విజయ్ కుమార్, నిరంజన్, మినహాజ్, మంగమ్మ, ఏ ఎస్ ఓ శివ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# పీర్ల చవిడి దగ్గర అప్రమత్తంగా ఉండాలి -డీఎస్పీ ఎన్ లింగయ్య



నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఉట్కూర్ ): ఉట్కూరు మండల కేంద్రంలో డిఎస్పిఎన్ లింగయ్య గురువారం సాయంత్రం పీర్ల చావిడిల దగ్గర భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. పీర్ల చావిడి ల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పీర్ల చావిడీల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటుచేసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మొహరం పండుగ సందర్భంగా ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పీర్ల చావిడీల వద్ద వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాలంటీర్లను నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. మొహరం పండుగ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. డి.ఎస్.పితో పాటు ఉట్కూరు ఎస్సై రమేష్ ఉన్నారు

## గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం"ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకంలో భాగంగా జిల్లాలో 25గ్రామాలు ఎంపిక కాబడినవి అందులో మండల పరిధిలోని మూడు గ్రామాలు(రాంసింగ్ తండా,ఉరంచుతండా,కాకర్జాల తండా) ఉన్నాయి. గురువారం ఈ గ్రామాలలో"ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్"పథకం అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం,విద్య,ఆరోగ్యం,సామాజిక భద్రత, రహదారులు, విద్యుత్, నీటి సరఫరావంటి రంగాలలో అభివృద్ధిని అందించడం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ పథకం ఉంటుందని,గిరిజన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎల్డిఎం భాస్కర్, ఏపీవో జ్యోతి, ఏపీఎం జీవరత్నం, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శిరీష, శాంత కుమారి, ఆనంద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిటిసి



**గోపాలపేట** మండల కేంద్రంలోని టిడిపి పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ మాజీ జెడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శివారెడ్డి టౌన్ అధ్యక్షులు శివన్న గంటా వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ నివారించండి - పర్యావరణ వాతావరణాన్ని కాపాడండి



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రతిఒక్కరు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండి పర్యావరణ వాతా వరణాన్ని కాపాడాలని పిలుపునిస్తూ వందరో జుల ప్రణాళిక లో భాగంగా మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం అమరచింత లో ర్యాలీ నిర్వహించారు. అమరచింతలోని మున్సిపాలిటీ కార్యాలయం నుంచి కమిషనర్ నాగరాజు, సిబ్బంది, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికు లందరూ కలిసి ఊరేగింపు చేశారు. ప్రధాన రహదారి వెంబడి పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ఊరేగింపు చేస్తే ప్లాస్టిక్‌ను వాడకండి యని పిలుపునిస్తూ తిరిగారు. పురపాలక సిబ్బంది, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మీటింగ్‌కు బయలుదేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు



**కోడేరు, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్‌లో జరగనున్న యూత్ కాంగ్రెస్ మీటింగ్ ను విజయవంతం చేయడానికి కోడేరు మండల యూత్ అధ్యక్షుడు జగన్మోహన్ ఆధ్వర్యంలో కోడేరు యూత్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ చెన్న కేశవులు, గణేష్, బాలపీరు, స్వామి, చంద్రశేఖర్, అంజి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ. మేజర్ న్యూస్ :** కుప్పగండ్ల గ్రామ పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన. దుబ్బ మోహన్ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం విషయం తెలుసుకున్న. కుప్పగండ్ల. మాజీ సర్పంచ్. శేఖర్. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 4000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట. నాగయ్య గౌడ్. దశరథం. దేవయ్య. అన్వర్. హుస్సేన్. తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో 2025 సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనవని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, విశ్వవిద్యాలయపు అధ్యయన కేంద్ర సమన్వయకర్త ఎం. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్, ఐటీఐ లేదా ఇతర డిప్లమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, రెగ్యులర్ డిగ్రీకి సమానమేనని, విద్యార్థులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా అభ్యర్థించాలన్నారు. వచ్చే ఆగస్టు 13 లోపు ఓపెన్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొందాలని సూచించారు. అదే విధంగా 2వ %డ% 3వ సంవత్సర విద్యార్థులు అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిషన్ కోసం విద్యార్థులు 10వ తరగతి మెమో, ఇంటర్ మెమో లేదా ఇతర అర్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ ఫోటోలను అప్‌లోడ్ చేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏదైనా విద్యార్థులకు సందేహాలు ఉన్నచో 7382929779 నంబర్ లేదా నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల లో సంప్రదించాలని తెలిపారు.

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంతో పాటు పరిసరాల గ్రామ ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాస్క్ సిఓఓ , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ చెన్నై వారు కల్వకుర్తి పట్టణకేంద్రంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 05వ తేదీ శనివారం నుండి 13వ తేదీ ఆదివారం వరకు. ప్రతిరోజు ఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఉచితకంటి పరీక్షలతో పాటు, కంటిశుక్లాలకు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కోరారు. ఐక్యతఫౌండేషన్ సభ్యులు,నాయకులు ఉన్నారు.

## మిడ్జిల్‌లో ఘనంగా ప్రపంచ మెకానిక్ దినోత్సవం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో గురువారం టు విల్లర్ మెకానిక్‌లు ప్రపంచ మెకానిక్ దినోత్సవం సందర్భంగా మిడ్జిల్ మండలంలో మెకానిక్ సోదరులు అందరూ కలిసి మెకానిక్ అసోసియాషన్ అధ్యక్షులు బాలకిషన్ ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, బైక్ ర్యాలీ తీయడం జరిగింది. అధ్యక్షులు బాలకిషన్, ఉపాధ్యక్షులు లింగేష్, మాట్లాడుతూ ప్రపంచం అంతటా ఎంతో ఘనంగా జరుపుకునే మెకానిక్ డేని మిడ్జిల్ నిర్వహించడం అత్యంత వేభోవంగా అందరు సహకరించి మండలంలో ఉన్న ప్రతి మెకానిక్ సోదరులు ముందుకు వచ్చి యునియన్ గొప్పతనాన్ని బలోపితం చేసినందుకు అందరి ధన్యవాదాలు అని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి రవి,కోశాధికారి నారాయణ, మెకానిక్ మల్లేష్ ,మల్లేష్ ,విజయ్ ,కుమార్, చారి మరియు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

## నిజాంబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన మండల పూజ కార్యక్రమాలు



**వంగూరు మేజర్ న్యూస్ :** నిజాంబాద్ గ్రామంలో గురువారం ఆంజనేయస్వామి ఆలయంలో మండల పూజ కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో విగ్రహాల ప్రతిష్ట తోపాటు బొడ్రాయి ఉత్సవాలు జరుపుకొని నేటికీ 41 రోజు కావడంతో గ్రామస్తులు మండల పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో స్వామివారి అభిషేకాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## 6న బసవేశ్వర చరిత్రపై హరికథా గానం

**పాలమూరు మేజర్‌న్యూస్ :** 6న మహాత్మా బసవేశ్వరుడి చరిత్ర ను హరికథా రూపంలో గాన కచేరీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పట్టణ వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి ఆవిటి శంకర్ లింగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక బోయపల్లి రోడ్డులోని తువ్వగుట్ట పై నున్న బసవ భవన్ లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని హరికథా బిరుదాంకితుడు, రేడియో ఆర్టిస్ట్, గద్వాల కాశీ విశ్వనాథ్ భాగవతార్ బృందంచే నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మహిళల గోరింటాకు మహోత్సవం కార్యక్రమం కూడా చేపట్టనున్నట్లు, పట్టణ వీరశైవ భక్త మహేశ్వరులు, హరికథా శ్రవణ ప్రియులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అంచలంచలుగా ఎదుగుతున్న కాంగ్రెస్ పార్టీనూతన కమిటీలు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అంచలంచలుగా ఎదుగుతున్న కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలుతెలకపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను గురువారము ఏర్పాటు చేయడం జరిగింది. కమీటీలో మండలస్థాయి ముఖ్యనాయకులు పాల్గొన్నారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి కాంగ్రెస్ నాయకులు ఎంతో కష్టపడి పని చేస్తేనే అంచలంచలుగా బలోపితం కావడానికి కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి పనిచేయాలని అన్నారు మాజీ సర్పంచ్ సూర్య బలాగౌడ్, టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ బొప్పల్లి నిరంజన్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లియాదయ్య,కొమ్ము అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుగ్గిల ప్రకాష్, మైనార్టీ నాయకులు %వీణ%. ఫరీద్, తది తరులు,పాల్గొన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమీటీ. గౌరవ అధ్యక్షులు:-బెట్ల బక్కన్న. గ్రామ అధ్యక్షులు:-పడిగే శేఖర్, ఉపాధ్యాక్షులు:-%+%. మల్లేష్. కార్యదర్శి:-నట్టల మహేష్. ప్రధాన కార్యదర్శి:-%ఖ%.నరసింహ రావు. కోశిధికారి:-%+%. పరమేష్. గౌ"సలహాదారులు:-రాగులు నిరంజన్,%జ%. బొందయ్య. సోషల్ మీడియా:-కురుమూర్తి కార్యవర్గ సభ్యులు:-పెద్దపల్లి కురుమూర్తి, ఎండిసుల్తాన్, ఎండి కరీమ్,%ూ%. నారయ్య, ఎండి ఉషేశు,నాగనులు శివరాం, భాస్కర్, మద్రెడు బుగ్గస్వామి, కుర్మయ్య,అలెటి బాలయ్య. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మార్చాలా ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని జ్యోష్ణవి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 22న కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు, ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జ్యోష్ణవి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పిఈటి యాదయ్య పేర్కొన్నారు. ఈనెల 5 నుండి 6 వరకు హనుమకొండ జిల్లాలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగనున్న 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా తరపున ట్రయాథలిన్ అథ్లెటిక్స్ పోటీలలో జ్యోష్ణవి పాల్గొంటుందని తెలిపారు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వ్యవసాయ మార్కెట్లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### - తీరనున్న రైతులు మరియు వ్యాపారస్తుల కష్టాలు.

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ లో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజ్ వ్యస్దవ లేక మార్కెట్ కు వచ్చే రైతులు నానా అవస్థలు ఎదుర్కొనే వారు ఈ సమస్యను రైతులు వ్యాపారులు స్దానిక ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఎం ఎల్ ఏ అట్టి సమస్యను తీర్చేందుకు గాను ప్రతిపాదనలు తయారు చేయించి సంభందిత మంత్రి కి సమస్య తీవ్రతను వివరించి 4.95 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. అందుకు సంభంధించిన ఉత్తర్వులు గురువారం జారీచేయడంజరిగింది. అందుకు గాను ఎమ్మెల్యే సంభదిత మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంట వెంటనే నిర్మాణాలను ప్రారంభిస్తే దశలవారీగా డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ అవుతాయని, ఆలస్యం చేస్తే డబ్బులు జమ కావడం కూడా ఆలస్యమేజరుగుతుందన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి హౌసింగ్ అధికారులు వేసిన మార్కింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు.లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని మద్యలో ఆపకుండా, ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు మున్సిపల్, హౌసింగ్ అధికారులు ఎక్కడ జాప్యం లేకుండా సమన్వ యంతో పని చేయాలన్నారు. అయితే తమ వార్డుకు వచ్చిన కలెక్టర్‌తో ఆ వీధికి చెందిన పలువురు మహిళలు నీటి సమస్య తీర్చాలని మొరపెట్టుకున్నారు. స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను పిలిచి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, వార్డు ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట అక్రమ కట్టడాల కూల్చివేత



జడ్చర్లలో అధికారులతో మాట్లాడుతున్న భూ యజమానులు

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని త్రిశూల్ నగర్ సమీపంలో గల నల్లకుంట కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని గురువారం అధికారులు పోలీసుల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. గతంలో ఇరిగేషన్ అధికారులు చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టారాదని పట్టదారులకు నోటీసులు ఇచ్చిన లెక్క చేయకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టారు. దీంతో అధికారులు తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించగా చెరువు పరిధిలో సర్వే నిర్వహించి ఎఫ్ టి ఎల్ పరిధి గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని అందులో వేసిన మట్టిని తొలగించాలని ఆదేశించారు. ఇది ఇలా ఉంటే ఇటీవల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లకుంట చెరువు నోటిఫైడ్ చెరువు అని గుర్తు చేయడంతో పాటు అది కబ్జా కావడంలో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోదరుడి పాత్ర ఉందని ఆరోపించారు. దీంతో గురువారం ఏ ఈ శేఖర్ , మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి లు హడావుడిగా గురువారం కుంటలోని ప్రహరీ నిర్మాణాలను కూల్చివేసేందుకు అక్కడికి చేరుకున్నారు. దీంతో భూమి పట్టదారులు మాట్లాడుతూ తమకు దాదాపు ఏడు ఎకరాల పొలం ఉండేదని ఆక్రమణలు పోను నాలుగెకరాల మిగిలిందన్నారు. గత ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రెండెకరాల తమ పొలంలో కాల్వను నిర్మించారని, అటువైపు బతుకమ్మ చెరువు పేరుతో కుంటను నిర్మించారని తమ పొలంలో నీరు ఎక్కడ నిలబడుతుందో చూపించాలని డిమాండ్ అన్నారు. దీంతో అధికారులు తమవద్ద ఏమైనా ఆధారాలు ఉంటే తీసుకురావాలని లేదంటే ఎఫ్ టి ఎల్ పరిధి వరకు తాము కూల్చివేస్తామి తిరిగి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మైనర్ ఇరిగేషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మైనర్ ఇరిగేషన్ ద్వారా నీటి వనరుల పై నిర్వహించిన శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏడవ మైనర్ ఇరిగేసన్ సెన్సస్ రెండవ నీటి వనరుల సెన్సెస్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ,నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం చర్యలు తీసుకోవాలి

## - రక్త నమూనాల సేకరణపై కలెక్టర్ అసంతృప్తి





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ నియోజకవర్గం తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. రక్త పరీక్షల కేంద్రంలో రక్ష పరీక్షల రిపోర్టులు రక్త నమూనాలను కలెక్టర్ పరిశీలించారు. రక్త నమూనాల సేకరణ అంశాలపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. రక్త నమూనా సేకరణ మరియు రక్త పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. వైద్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు.అక్కడి వైద్య సేవల గురించి తెలుసుకొని, అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు విన్న ఆయన, ఆరోగ్య కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు ఎదురైతే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటాం అని కలెక్టర్ తెలిపినారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ జాకిర్ ఆలి, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు విద్యాశాఖలో అన్ని విభాగాలలోని మార్పులను, పురోగతిని వివరాలను పూర్తిగా విశ్లేషించుకొని తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, కొత్తగా భర్తీ అయిన ఉపాధ్యాయ ఖాళీలు, నాణ్యమైన విద్యాబోధన, ఉచిత యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోటివేట్ చేస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 శాతం హాజరుండేలా చర్యలు తీసుకోవాల ని స్పష్టం చేశారు. బడిబాట కార్యక్రమం సంబంధించిన రిపోర్టులు అప్డేట్ చేయించి సమర్పించాల్సిందిగా మండల విద్యాధికారులకు ఆదేశించారు. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పూటన్‌పల్లి, బస్వాపూర్, మిర్జాపూర్, ఏదులగూడెం గ్రామాల్లో నాలుగు ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి యుటిఐఎస్ఈంలో ఆధార్ నంబర్ నమోదు చేసి, అపార్ ఐడి జెనరేట్ చేయాలని సూచించారు. ఆధార్ కార్డు సమస్యల పరిష్కారానికి ప్రతి మండల విద్యాధికారి, ఈ.డి.యం. తో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ ఆధార్ నమోదు, సవరణలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చేరేలా మండలాల వారీగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ అధికారికి ఆదేశించారు. వయోజన మహిళల కోసం ప్రత్యేకంగా (ఉల్లాస్ కార్యక్రమం ద్వారా) ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యను అందరికీ అందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) కార్యక్రమాల లక్ష్యాలను చేరుకునేందుకు, స్వయం సహాయక సంఘాల సహకారంతో గ్రామలలో ప్రచారం నిర్వహించి అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, అన్ని మండలాల విద్యాధికారులు,జిల్లా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అది ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపీ డీకే అరుణ



**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ అది ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డి కె అరుణ అన్నారు. గురువారం శ్రీఅది ఆంజనేయ స్వామిని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. దేవాలయం లో కళ్యాణ మంటపం అభివృద్ధికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణకు స్వామి శేష వస్త్ర ము చే ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు డి.యం రాఘవేంద్రరావు బీజేపీ నాయకులు వెంకట్రామి రెడ్డి, రాములు గౌడ్,శ్రీధర్ ,వేణు, పార్థసారథి, కరుణాకర్ రెడ్డి ,రమేష్, శ్రీకాంత్,వెంకట్ నాయక్ తోపాటు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350